# తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్.. ఆస్పత్రుల్లో 'హెల్త్ ఏటీఎం'ల ఏర్పాటు



**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 21 ప్రతినిధి**
తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్.. ఆస్పత్రుల్లో 'హెల్త్ ఏటీఎం'ల ఏర్పాటు
పేద ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. గ్రామీణ ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో 'హెల్త్ ఏటీఎం'లను ఏర్పాటు చేయనుంది. ఇప్పటికే ప్రయోగాత్మకంగా హైదరాబాద్‌లోని కింగ్ కోఠి ఆస్పత్రి, మలక్‌పేట ఏరియా ఆస్పత్రిలో వీటిని ఏర్పాటు చేశారు. వీటి సేవలను ప్రయోగాత్మకంగా పరిశీలించారు. ఈ హెల్త్ ఏటీఎంలు శరీరాన్ని స్కాన్ చేయడం, శరీర ఉష్ణోగ్రత, రక్తపోటు (బీపీ), రక్తంలో ఆక్సిజన్ స్థాయి వంటి మొత్తం 132 రకాల పరీక్షల ఫలితాలను నిమిషాల్లోనే అందిస్తాయి. అలాగే రోగి ఆరోగ్య రికార్డును డిజిటల్‌గా చేయనుంది.

# జ్యోతిరావు పూలే విగ్రహ ధ్వంసం: బీసీ అజాది ఫెడరేషన్ తీవ్ర ఖండన..

– బీసీ అజాది ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్.

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 21**
ఉర్సు దర్గా ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనపై బీసీ అజాది ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్ తీవ్రంగా ఖండించారు. భాస్కర్ మాట్లాడుతూ, జ్యోతిరావు



పూలే సమాజంలోని పిరమిడ్ కింద వర్గాల కోసం విద్య, సమానత్వం, హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని గుర్తుచేశారు. అలాంటి విగ్రహాన్ని ధ్వంసం చేయడం సామాజిక విలువలపై దాడి అని పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు వెంటనే చర్య తీసుకుని దోషులను అరెస్ట్ చేసి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. లేకపోతే, జిల్లావ్యాప్తంగా బీసీ అజాది ఫెడరేషన్ బహుళ స్థాయి ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యాసబట్టు మధుసూదన్ రాజు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ జినుకల లక్ష్మణ్ రావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గజవెల్లి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడిగా కృష్ణ కాంత్ యాదవ్ ..

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 21**
అఖిలభారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడిగా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామానికి చెందిన దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ను నియమించారు. ఇటీవలే మండలంలోని అన్ని గ్రామాల యాదవ సంఘం సభ్యులచే మండల యాదవ సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అఖిలభారత యాదవ మహాసభ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బోయిన తిరుపతి యాదవ్ (ఏటి యాదవ్ ) సిరిసిల్ల లో మండల అధ్యక్షుడిగా దోమకొండ కృష్ణకాంత్ యాదవ్ ను ఏకగ్రీవం చేస్తూ నియామక పత్రం అందించారు. దోమకొండ కృష్ణకాంత్ యాదవ్ నియామకానికి సహకరించిన జిల్లా మండల నాయకత్వానికి యాదవ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా యాదవ సంఘాల కన్వీనర్ సొగాని కొమురయ్య యాదవ్ రాష్ట్ర నాయకులు వాసం మల్లేశం యాదవ్ వీరవేణి మల్లేష్ యాదవ్ పెద్ద వేణి వెంకట్ యాదవ్ మాజీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చెవుల మల్లేశం యాదవ్ మండల కోశాధికారి గొడుగు దేవయ్య యాదవ్ మండల ఉపాధ్యక్షులు చేకూటి మహేష్ యాదవ్ ఎలుక మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఉర్దూ స్కూల్స్ అధికారిగా షకీలా బాధ్యతలు

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 21**
ఉమ్మడి జిల్లా ఉర్దూ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ అధికారిగా షకీలా బాధ్యతలు స్వీకరించారు నందిగామ పట్టణ నివాసి షకీలా విజయవాడలో నివాసం ఉంటూ ఉర్దూ స్కూల్ టీచర్ గా కొనసాగుతున్న నేపథ్యంలో రీజినల్ జాయిన్ డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ కాకినాడ ఉత్తర్వులు మేరకు షకీలాను డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ ఉర్దూ విజయవాడ వారి కార్యాలయం నందు బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ ఉర్దూ అధికారి షకీలా మాట్లాడుతూ విధిగా పాఠశాలల తనిఖీ విద్యా కార్యక్రమాలు అమలు విద్యార్థులకు అందించే సౌకర్యాలు మరియు ప్రభుత్వ పథకాలతో పాటు విద్య యొక్క ప్రాముఖ్యత పాఠశాల వయసు పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేరేలా కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఆమెను ఈ సందర్భంగా పలువురు విద్యాసంఘాలు తోటి ఉపాధ్యాయులు కలిసి అభినందలు తెలిపారు

# మన తరంలో వీరనారి 'జేపిలతా'

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 21 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**
మనతరంలో కచ్చితంగా మనం కొంతమంది త్యాగాల గురించి ,వారి పోరాట పటిమ గురించి , తెల్సుకోవల్సిన అవసరం ఎంతైనా ఉంది. మరీ ముఖ్యంగా అణగారిన బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళా నాయకుల గురించి తెల్సుకోవల్సిందే! వీరనారి మణులు అంటే రాజ్యాపరిపాలన చేసిన రాచరిక వర్గాలకు చెందిన రాణి మాత్రమే కాదు మాతా సావిత్రి బాయి అలాగే మాతా రామాబాయి అంభేద్కర్ వంటి వీరనారి మణులెందరో ఈదేశ బహుజన సమాజంలో. వీరి వారసత్వాన్ని పునికిపుచ్చుకున్న మన తరం వీరనారి జేపీ లతా .ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోహెడ మండలంలోని నాగ సముద్రాల ఒక కుగ్రామం మొన్నమొన్నటి వరకు ఎలాంటి రవాణా సౌకర్యం లేని గ్రామం.వాగులు వంకలు కోనలు గుట్టలు దాటుకొని సుమారు నాలుగు కిలోమీటర్లు నడిచివస్తేనేగానీ రవాణా సౌకర్యం ఉండే రోడ్డు. అడవి గుండా ఎక్కడికే బిడ్డ ఒక్కదానివే పోతున్నవ్ అంటే అమ్మ కృష్ణన్న మీటింగ్ ఉన్నదే నాఒక్కదానికే ఏమన్న అయితే ఏముందే కోటి మంది మన మాదిగోళ్ళకు న్యాయం దక్కాలిగానే అనుకుంటా బయల్దేరిన వైనం జేపీ లతాసొంతం.జెరిపోతుల పోచయ్య దుర్గమ్మ గార్లకు ఐదుమందిలో లతా నాల్గో సంతానం కాగా మూడవ అమ్మాయి. ఆకలి దప్పుల కుటుంబ నేపధ్యం దుబాయ్ మస్కట్ కు వలసపోయే పల్లె అయినా ప్రభుత్వ నౌకరి సాధించి కుటుంబానికి అండగా ఉండాలనే తపనతో కసిగా చదివి



యంఏ బిఈడి పూర్తి చేసింది.
ఈతరుణంలోనే పద్మశ్రీ మంద కృష్ణన్న స్పీచ్ కు ఆయన పోరాట మజిలికి ఆకర్షితురాలై 2011సం" లో ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో తన ప్రయాణం మొదలుపెట్టి యంఆర్పియస్ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా మరియు జాతీయ నాయకురాలిగా ఎదిగింది. ఈప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు ఊహించని ఎదురు దెబ్బలు అయినా ఎక్కడా కృంగిపోకుండ స్వీయ లాభం అనేది లేకుండా మాదిగజాతి ప్రయోజనం కొరకు మాత్రమే పనిచేస్తున్న వైనం!

### ఎందుకమ్మా అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ పైన చెప్పు విసిరేసినవ్?

నా జాతికొరకు మంద కృష్ణన్న పిలుపుమేరకు ప్రాణాలైన ఇస్తాను.కేసీఆర్ నా మాదిగ జాతిని మోసం చేసిండు ఆరోజు వరంగల్ కేసీఆర్ సభలో పోలీసులు అడ్డుకొనకపోతే కొట్టేదానిని నాజీవితం గురించి కాదు నా మాదిగ జాతి భవిష్యత్తు నాకు ముఖ్యం.

### అప్పుడు ప్రతిపక్షంలో ఉన్నటువంటి రేవంత్ రెడ్డి ఏమన్నారు?

ఈ సంఘటన జర్గిన తర్వాత ఆనాడు టిడిపి, బిజేపి నాయకులు మరీ ముఖ్యంగా రేవంత్ రెడ్డి వారి సభావేధికపైకి నన్ను పిలిచి తల్లి కేసీఆర్ చర్మంతో చెప్పులు కుట్టించుకోరా అన్నడు.నీలాంటి ధైర్యవంతురాలిని నేను ఇపుడే కళ్ళారా చూస్తున్నాను తల్లి నీకు అండగా మేముంటాము ఆదుకుంటామని అన్నడు.వర్గీకరణ సాధనలో కృష్ణన్న పిలుపుమేరకు రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఢిల్లికి సహితం ఎన్నోమార్లు పయనమై తన గొంతును విన్పించింది.మహిళా విభాగపునేతగా హైదరాబాద్ లో గా"శ్రీ" క్రీ"శే" భారతక్క సంస్మరణ సభలో జర్గిన ఘటనలో చెంచెలగూడ జైల్లో ఇరవై రెండు రోజులపాటు గడిపింది. ఆ సంధర్భం తమ తల్లి ఎందుకే లతమ్మా ఆడపిల్లగా అవసరమానే అంటే నా మాదిగ జాతికోసం జీవితం మొత్తం జైల్లోనే ఉంటానమ్మా అని మనం ఎంతమందిమి చెప్పగలం!? అదేందే ఇట్ల ఊరు ఊరుకు జెండాలు పట్టుకొని తిర్గితే ఆడపిల్లలకు పెళ్ళి అవుతుందానే నీకంటూ వ్యక్తిగత జీవితం లేదానే అని ఎంతోమంది బంధువులు వాపోయినపుడు నాకు వ్యక్తిగత జీవితమంటూ ఏదీలేదు మంద.కృష్ణన్న బాటలో యావత్ మాదిగ జాతి ప్రయోజనంలోనే నా జీవితం దాగుందని ఘంటాపథంగా చెప్పి నేటివరకు పెళ్ళి అనే ఆలోచనకు తావులేకుండా ఆచరించడానికి ఎంతటి మనోధైర్యం ఉండాలి మరియు జాతిపైన ఎంతటి మమకారం ఉండాలి జేపీ లతకు!? భారతక్క సంస్మరణ సభలో జర్గిన ఘటనలో తన ఒంటిపైన వస్త్రాలు(చీరే-జాకెట్) చినిగినపుడు జైల్లో సుమారుగా నాల్గురోజుల పాటు చీరేకొంగును ఒంటికి కప్పుకోని గడిపిన దుర్ధినాలను కూడ అనుభవించింది తన కులం కొరకు.ముప్పైయేండ్ల యంఆర్పియస్ ఉద్యమ ప్రస్థానంలో చివరి పదిహేను సంవత్సరాలు అత్యంత కఠినమైన పరిస్థితులు ఎదుర్కొన్న సందర్భం.ఆత్మగౌరవ ఉద్యమాలు ఒకవైపు ఇదే ఉద్యమంలో మిలిటెంట్ పోరాట పటిమ మరొకవైపున కొనసాగిన తరుణంలో 2011నుండి నేటి వరకు యంఆర్పియస్ ఉద్యమంలో చురుకుగా ఉన్నటువంటి జేపీ లతా వర్గీకరణ సాధనలో మహిళా విభాగం నుండి ఒక కీలకమైన బలమైన గొంతుకగా ఉంటూ యంఆర్పియస్ ఉద్యమంలో పదిహేను సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు.ఇంతటి మహోన్నత కమిట్మెంట్ ఉన్నటువంటి నాయకురాలు కాబట్టే మన తరంలో వీరనిరిగా మనం గుర్తు చేసుకొనగల్గుతున్నాము.ఇటువంటి నిస్వార్థ నాయకులే నేటి మనదేశ మరియు రాష్ట్ర చట్టసభలకు అవసరం. కొంతమంది మిత్రులు అన్నట్లు ఒకమాట ఇప్పుడు తప్పక మనం గుర్తు చేసుకోవాలి

### " మాదిగ జాతికోసం తన యావత్ జీవితాన్ని దారపోసిన లతకు మాదిగ జాతి ఏమిస్తుందో చూడాలి"

బుద్ధుడు -పూలే-సావిత్రి బాయి-అంభేద్కర్-జగ్జీవన్ రామ్ -పెరియార్ వంటి బహుజన వారసత్వంలో పద్మశ్రీ మంద కృష్ణన్న అడుగుజాడల్లో జేపీ లతా నడుస్తుంది.

# బస్తి దావఖాన సేవలు పేద ప్రజలకు సక్రమంగా అందివ్వాలి.

### డా, పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ ఎమ్మెల్యే, ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జ్.

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 21 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**
గతం లో కేసీఆర్ ప్రభుత్వం పేదలకు సత్వరమే వైద్య సేవలు అందించాలనే సదుద్దేశం తో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయనీ ఆందోళన వ్యక్తం చేశారు జనగామ ఎమ్మెల్యే డా, పల్లా రాజేశ్వర్ రెడ్డి.హైదరాబాద్ ఎర్రగడ్డ డివిజన్ లో సుల్తాన్ నగర్ లో గల బస్తి దావఖానాను ఉదయం పది గంటలకు మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ తో కలిసి ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జ్ ఎమ్మెల్యే డా, పల్లా రాజేశ్వర్ రెడ్డి సందర్శించారు .ఈ సందర్భంగా డా, పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...
నాడు కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో 400 బస్తి దావకానలు ఏర్పాటు చేశారని 3 00 బస్తి దావకానాలు హైదరాబాదులోనే ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రతి బస్తి దావకానాలు ఒక డాక్టర్ ఒక నర్సు మిగతా స్టాఫ్ ఏర్పాటు చేశారని అన్నారు . సుల్తాన్ నగర్ లో గత ఆరు నెలలుగా బస్తి దావఖానాలు డాక్టర్ లేరని ఇక్కడి ప్రజలు కోరగా ఒక డాక్టర్ నీ ఇచ్చారన్నారు. పేద ప్రజలకు జ్వరం వచ్చిన కడుపునొప్పి వచ్చిన కాలు నొప్పి వచ్చిన వెంటనే వైద్య సహాయం అందాలనే ఉద్దేశంతో నాటి కెసిఆర్ ప్రభుత్వం బస్తి దావఖానాలను ఏర్పాటు చేశారని సత్వరమే వైద్య సేవలు అందించి వారికి కావాల్సిన వైద్య పరీక్షలు నిర్వహించి వారికీ మందులు ఇచ్చేవారని తెలిపారు
ప్రస్తుతం బస్తి దావఖన ల పరిస్థితి దారుణంగా ఉందని సరైన సిబ్బంది లేకపోవడంతో రోగులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదనీ రోగులు కూడా అంతంత మాత్రంగానే వచ్చి నామమాత్రం సేవలు పొందుతున్నారన్నారు వారానికి ఒక రోజు మాత్రమే వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. బస్తీ దవాఖానాల్లో వైద్య పరీక్షలు చేసేందుకు సదుపాయాలు లేకపోవడంతో ప్రజలు ప్రైవేటు ఆసుపత్రుల్లోకి వెళ్లి పరీక్షలు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు



.బస్తీ దావఖాన ల్లో బ్లడ్ టెస్ట్ యూరిన్ టెస్ట్ థైరాయిడ్ టెస్ట్ మెమోగ్రఫీ టెస్ట్ లు ఇలా సుమారు 134 ప్రధాన వైద్య అన్ని పరీక్షలు నిర్వహించేవారని, కానీ నేడు కేసీఆర్ మీద కోపంతో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సగం పరీక్షలు మాత్రమే నిర్వహిస్తున్నారు అన్నారు. 134 పరీక్షల్లో 60 పరీక్షలు కూడా నిర్వహించడం లేదన్నారు చేసిన రిపోర్టులకు కూడా వెంటనే ఇవ్వకుండా మరొక రోజు రెండు మూడు రోజుల్లో ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. బస్తీ దవాఖానలో పనిచేసే సిబ్బందికి మూడు నెలల నుంచి ఆరు నెలల వరకు జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. కొన్ని బస్తి దావఖానలలో ఎంబిబిఎస్ డాక్టర్ లేరని డాక్టర్ కావాలని కోరగా కోరగా డాక్టర్ లను ఇచ్చారన్నారు వైద్యాన్ని నిర్లక్ష్యం చేసి బస్తి దావఖానాలను క్రమంగా మూసివే ప్రయత్నం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆరోపించారు .
ఒకవైపు డాక్టర్లు లేకపోవడం ఉన్న సిబ్బందికి మూడు నెలల నుంచి ఆరు నెలల వరకు వేతనాలు ఇవ్వకపోవడం వైద్య పరీక్షలను సగానికి కుదించడం నాడు కెసిఆర్ ప్రభుత్వం మందు గోళీలు సిరపులు అన్నిప్రజలకోసం అందుబాటులో ఉంచితే ఈ ప్రభుత్వం వచ్చాక సగం మందులు కూడా ఇవ్వడం లేదన్నారు. మందులు నో స్టాక్ లేవని చెప్పడం అర్జెంటు ఉంటే ప్రైవేటు మెడికల్ షాపుల్లో కొనుక్కోమని సూచించడం జరుగుతుందన్నారు. బస్తీ దావఖాన పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిందనీ బస్తి దావఖానాలు మళ్ళీ బాగుపడాలంటే పేద ప్రజలకు వైద్యం అందాలంటే కెసిఆర్ సూచించిన అభ్యర్థి గెలవాల్సిన అవసరం ఉందన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం అసంభవం

-బాంబు పేల్చిన జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
-రేవంత్ రెడ్డికి అవకాశం ఇస్తే మొత్తం సర్వనాశనం చేసిండు
-తనను కలిసిన అసంతృప్త ఎమ్మెల్యేలతో బాధను పంచుకున్న ఖర్గే
-సంచలన విషయాలు బయటపెట్టిన సీనియర్ జర్నలిస్ట్, సౌత్ ఫస్ట్ రిపోర్టర్ వాసు
-రేవంత్ రెడ్డి గ్యారెంటీల అమలులో ఘోరంగా విఫలం అయ్యాడు
-పరిపాలన గాడి తప్పిందని ప్రజలు అనుకుంటున్నారు

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 21 ప్రతినిధి**
మంత్రుల మధ్య కీచులాటలు, వాటాల పంపకాల లొల్లి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చింది
బీసీ రిజర్వేషన్ అంశాన్ని రేవంత్ సరిగ్గా హ్యాండిల్ చేయకపోవడం వల్ల మన పరిస్థితి రెండిటికి చెడ్డ రేవడి అయ్యింది మొదటి నుండి పార్టీలో అందరినీ కలుపుకొని పోలేదు. ఇతర పార్టీలతో కూడా సరిగ్గా సమన్వయం చేసుకోలేదు
ఇప్పుడు బిసి రిజర్వేషన్ అంశంలో కాంగ్రెస్ ఫెయిల్ అయ్యింది అనే సంకేతాలు వెళు న్నాయి. అది పార్టీకి తీవ్ర నష్టం చేసిందిమొదటి నుండి కాంగ్రెస్ పార్టీకి దన్నుగా ఉన్న రెడ్లు, దళితులు ఈ అంశం వల్ల మనకు దూరం అయ్యారు.పోనీ బిసిలు అయినా మనకు దగ్గర అయ్యారా అంటే అదీ లేదు. రేవంత్ చేసిన నిర్వాకం వల్ల అన్ని కులాల వాళ్లూ కాంగ్రెస్ మీద ఆగ్రహంగానే ఉన్నారుఅనవసరంగా రేవంత్ ఇందులోకి రాహుల్ గాంధీ పేరును లాగాడు. ఇది రాహుల్ ఇమేజ్‌ను కూడా డ్యామేజ్ చేసింది – మల్లికార్జున ఖర్గే



